

## రూ.8 వేల కోట్ల ప్రగతి పనులు

### మోడీ సభను విజయవంతం చేయాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


6 లో..



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం 09, మే 2026

- గ్రామాలపై మద్యం మాఫియా పట్టు.
- బెల్ట్ షాపులతో బీభత్సం.
- ఎక్సైజ్ అధికారుల మౌనం.. బెల్ట్ దందా దూకుడు.
- బార్‌ల నుంచి బెల్ట్ షాపుల వరకూ సిండికేట్.
- బెల్ట్ షాపులపై చర్యలు ఎక్కడ..?

# కొత్తగూడెంలో "బెల్ట్ దందా" జోరు..!




**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బెల్ట్ దందా రోజురోజుకూ విస్తరిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం మాఫియా పట్టు బిగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారిక సమయాలు ముగిసిన తర్వాత కూడా గ్రామాల్లో బహిరంగంగానే మద్యం విక్రయాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బెల్ట్ కాంట్రాక్టర్లతో కొందరు వ్యక్తులు కుమ్మక్కై అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నారనే చర్చ సాగుతోంది. జిల్లాలోని పలు మండలాల్లో చిన్నచిన్న దుకాణాలు, టీ స్టాళ్లు, ఆటో స్టాండ్లు, కిరాణా షాపులు కూడా బెల్ట్ విక్రయ కేంద్రాలుగా మారిపోయాయని ప్రజలు చెబుతున్నారు. రాత్రివేళల్లో యువతకు సులభంగా మద్యం అందుబాటులోకి రావడంతో గ్రామాల్లో కుటుంబ సమస్యలు, గొడవలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బెల్ట్ షాపులతో బీభత్సం.

గ్రామాల్లో వైన్ షాపులు మూసివేసిన తర్వాత కూడా బెల్ట్ దందా ఆగడం లేదని ప్రజలు అంటున్నారు. కొందరు బార్ అండ్ రెస్టారెంట్ల నుంచి లూజ్ మద్యం తీసుకువచ్చి గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం. పలు చోట్ల యువకులు గుంపులుగా చేరి రోడ్ల పక్కనే మద్యం సేవించడం సాధారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

### ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో సరఫరా

మద్యం అక్రమ రవాణాకు ఆటోలు, బైకులు ప్రధాన వాహనాలుగా మారినట్లు తెలుస్తోంది. రాత్రి వేళల్లో గ్రామాలకు భారీగా మిగతా 2లో..

---

## తాగునీటి సమస్యలు తలెత్తొద్దు

- అధికారులందరూ క్షేత్రస్థాయిలోనే ఉండాలి
- ప్రజలకు పూర్తి భరోసా కల్పించాలి
- కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశం



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** రానున్న జులై 15 వరకు జిల్లాలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని తాగునీటి పరిస్థితిపై సమీక్ష తాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించారు. మిగతా 2లో..

---



## ప్రాణహితకు జలహారతి

- సాగు రంగానికి పూర్వ వైభవం
- కాళేశ్వరం పేరిట నిధులు వృథా చేసిన గత ప్రభుత్వం ...
- తుమ్మిడిహట్టి పునరుద్ధరణకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి
- మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చలు
- తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్ ప్రతిపాదిత ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించిన మంత్రులు జూపల్లి, వివేక్

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** తెలంగాణలో సాగునీటి రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, మిగతా 2లో..

---

## పురిటిగడ్డపై 40 వసంతాల పండుగ

- సత్తుపల్లిలో తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా 40 వసంతాల వేడుకలు
- రాజకీయ పురిటిగడ్డపై జరుపుకోవడం సంతోషం
- వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్
- ముఖ్య అతిథిగా తుమ్మల తనయుడు యుగంధర్
- తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ తనయుడి భావోద్వేగం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ జీవితంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 సంవత్సరాలు పూర్తి అయినసందర్భంగా మిగతా 2లో..

# కొత్తగూడెంలో "బెల్ట్ దందా" జోరు..!

(మొదటి పేజీ తరువాయి)

మద్యం తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ స్థాయిలో ప్రత్యేక నెట్‌వర్క్ ఏర్పడి బెల్ట్ దందా నడుస్తోందని సమాచారం.

### ఎక్సైజ్ శాఖపై ప్రశ్నలు

అక్రమ మద్యం విక్రయాలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తున్నా, అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారులకు మామూళ్లు అందడం వల్లే బెల్ట్ దందా విస్తరిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మహిళా సంఘాల ఆగ్రహం

గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళా సంఘాలు చెబుతున్నాయి.

కుటుంబ ఆదాయం మొత్తం మద్యం కోసం ఖర్చవుతోందని, చిన్నారుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

### యువత భవిష్యత్తుపై ఆందోళన

గ్రామాల్లో యువత మద్యం వ్యసనానికి బానిసలవుతోందని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. "ఇది కేవలం అక్రమ వ్యాపారం కాదు..

సమాజాన్ని మెల్లగా నాశనం చేస్తున్న ప్రమాదకర వ్యవస్థ" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ దందాను పూర్తిగా అరికట్టాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రాణహితకు జలహారతి

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం తుమ్మిడిహెట్టిని సందర్శించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి ప్రాణహిత నదికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, జలహారతి ఇచ్చారు. తుమ్మిడిహెట్టి ప్రతిపాదిత ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బరాజ్ ఎత్తు, సామర్థ్యం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు, మహారాష్ట్ర లో ఉన్న శివిని గ్రామ పరిధిలోని





ముంపు పరిధి, అటవీ, పర్యావరణ అనుమతులు, తది తర అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో చర్చించారు.

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకులు పక్కనబెట్టిన తెలంగాణ రాష్ట్ర కీలకమైన ప్రాజెక్టు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు (తుమ్మిడిహెట్టి బరాజ్) పునరుజ్జీవం పోయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో రూ.38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో డా. బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లోనే ప్రాజెక్ట్ నిర్మాణం లో భాగంగా 106 కి.మీ మేర కెనాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, 71.5 కి.మీ మేర భూసేకరణ పూర్తి చేశారని, 46 కి.మీ మేర పనులు కూడా పూర్తయ్యాయని వెల్లడించారు. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనబెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు చేసి ఖజానాకు భారీ గండి కొట్టింది అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించే అవకాశం ఉన్నా, గత ప్రభుత్వం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోయడంతో ఆర్థిక భారం పెరగడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా భారంగా మారాయని మంత్రి ధ్వజమెత్తారు. నాసిరకం పనులతో మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగిపోవడంతో ఇప్పుడు ఆ నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మిస్తే ఒక్క యూనిట్ విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలించవచ్చని, తద్వారా సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు రైతాంగానికి గొప్ప మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల మేర బరాజ్ నిర్మాణానికి అంగీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు మంత్రి చెప్పారు. "మహారాష్ట్రలోని శివిని గ్రామానికి ఎలాంటి ముంపు సమస్య ఉండదని, భూములు కోల్పోయే వారికి మెరుగైన పరిహారం, సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు రాష్ట్రాల్లోనూ భూగర్భ జలాలు పెరుగుతాయి అని వివరించారు.

### బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు చొరవ చూపాలి

ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు రానున్న నేపథ్యంలో, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు ఈ ప్రాజెక్టు అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి జూపల్లి కోరారు. 'వికసిత్ భారత్' అని నినదించే కేంద్ర ప్రభుత్వం, పెద్ద మనసుతో తెలంగాణ రైతుల పక్షాన నిలబడి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడి హట్టిరాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా చేపడుతున్న ఈ ప్రాజెక్టు విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మాను కోవాలని హితవు పలికారు. సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందరూ సహకరించాలని కోరారు.

కమిషన్‌ల కోసమే కెసిఆర్ ప్రాణహిత ప్రాజెక్టును తరలించారు.

### కేసిఆర్ ఓ తుగ్లక్ : రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

ప్రాణహిత ప్రాజెక్టును కేసిఆర్ కమిషన్ల కోసమే తుమ్మిడి హెట్టి నుండి కాలేశ్వరంకు తరలించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనా, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

కేసీఆర్ తుగ్లక్ అని, బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో చిన్న కాంట్రాక్టర్ గా ఉన్న మేఘా కృష్ణారెడ్డి కాలేశ్వరం నిర్మాణంతో ప్రపంచ స్థాయికి ఎదిగారని ఎద్దేవా చేశారు.

తుమ్మిడి హట్టి వద్ద నిర్మించాల్సిన బ్యారేజ్ ను కాదని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని కాళేశ్వరం కట్టారని , అప్పటికే పదివేల కోట్లు ఖర్చు చేసిన తుమ్మిడి హట్టి బ్యారేజ్ కు మరో ఇరవై అయిదు వేల కోట్లిస్తే కంప్లీట్ అయ్యేదని , లక్ష కోట్లతో కాలేశ్వం కడితే ఒక్క టీఎంసీ కూడా సరిగ్గా వాడలేదన్నారు.

ప్రాణహిత ప్రాజెక్టతో 16లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఉమ్మడి ఆదిలాబాద్‌కి 2 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ,తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్ నిర్మాణంతో మహారాష్ట్రకు ఎటువంటి నష్టం లేదని స్పష్టం చేశారు. మహా సీఎం ఫడ్నవీస్ బ్యారేజి నిర్మాణానికి ఒప్పుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం తో సంప్రదించి

త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రాణహిత ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకునేలా తెలంగాణా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకి న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, పాల్వాయి హరీష్ బాబు, కలెక్టర్ హరిత, ఎస్పీ నిఖిత పంత్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలని పరిష్కారం కాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తాగునీటి విషయంలో పూర్తి భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపై ఉందని ఆయన అన్నారు .ఎక్కడ తాగునీరు వృధా కాకూడదని, ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా బల్క్ సరఫరాలో సమస్యలు, అలాగే రిపేరీలు ఉన్నట్లయితే వెంటనే సమస్యలు పరిష్కరించాలని, తాగునీటిని పూర్తిస్థాయిలో పరీక్ష నిర్వహించిన తర్వాతే సరఫరా చేయాలని, ఇందుకు గాను ప్రతి మున్సిపాలిటీకి తాగు నీటి టెస్టింగ్ కిట్లను ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఏ ఈ లు గ్రామాలలో సర్పంచులతో అనుసంధానంలో ఉండి ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా చిన్న చిన్న లీకేజీలు లేదా మరమ్మతులు ఏర్పడితే వెంటనే అరికట్టాలని, పెద్ద సమస్యలు వస్తే తమ దృష్టికి తేవాలన్నారు. తాగునీటి పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు, వివరణలు ఇవ్వాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా పత్రికల్లో వచ్చిన వార్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షించి అందు గల కారణాలను తెలుసుకున్నారు.

మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ఇంజనీరింగ్ అధికారులు చూడాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని గ్రిడ్ వాటర్ రాకపోతే అద్దె బోర్ల ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా తాగునీరు అందించాలని చెప్పారు.

ప్రజారోగ్య ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈ ఈ శాంత కుమారి, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, మిషన్ భగీరత ఈఈలు,డి ఈ లు,ఏఈ లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పురిటిగడ్డపై 40 వసంతాల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన రాజకీయ పుట్టినిల్లు అయిన సత్తుపల్లిలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో 40 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ తుమ్మల అభిమాన వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాజకీయంగా 40 సంవత్సరాలు నుండి తుమ్మలతో నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మంత్రి తుమ్మలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సత్తుపల్లి నియోజకవర్గంలో ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి పనుల ఏవిని ప్రదర్శించగా తుమ్మల అభిమానులు కార్యకర్తలు ప్రజలు ఆసక్తిగా దానిని తిలకించారు. ఈ సమావేశంలో డాక్టర్ తుమ్మల యుగంధర్ భావోద్వేగంగా మాట్లాడినారు. సత్తుపల్లి ప్రజల రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేమని అందుకే మంత్రి తుమ్మల ఏ శాఖలో ఉన్నా, ఏ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించినా ఆయన శ్వాస ఆయన ధ్యాస సత్తుపల్లి నియోజకవర్గం మీద ఉంటుందని తెలిపారు. 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తుమ్మల అభిమానులు,తెలుగుదేశం కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా

# కలిసిన లైబ్రరీ చైర్మన్ ఖాదర్ బాబా

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన ఎండి ఖాదర్ అలీ(ఖాదర్ బాబా) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న జీడబ్ల్యూఎంసి కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్

కాజీపేట్, అక్షిత ప్రతినిధి: వరంగల్ మహానగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యుల పదవి కాలం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశం లో పాల్గొన్న 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వారి తండ్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ కౌన్సిలర్‌గా ఓడిపోయినప్పటికీ తరువాత మంత్రి స్థాయికి





ఎదిగినట్లు తెలిపారు. అలాగే అనేక మంది కౌన్సిలర్, కార్పొరేటర్ స్థాయి నుండి ఎమ్మెల్యేలు, మంత్రులుగా ఎదిగిన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. మనమంతా కూడా సేవాభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసం పొందితే భవిష్యత్తులో ఉన్నత పదవులను సాధించగలమని వ్యక్తం చేశారు.

సమావేశం అనంతరం కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో పశు సంవర్ధక శాఖ కార్యక్రమాలు విజయవంతం

### సుంక్లీ గ్రామంలో ఫెర్టిలిటీ, జంతు ఆరోగ్య శిబిరం

### - పశుగ్రాస విత్తనాల పంపిణీ, దూడల ర్యాలీలో రైతులు, గొర్రెల పెంపకదారుల ఉత్సాహభరిత పాల్గొనింపు

నిర్మల్, అక్షిత బ్యూరో:

“99 డేస్ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా భైంసా మండలంలోని సుంక్లీ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ అండ్ యానిమల్ హెల్త్ క్యాంప్, పశుగ్రాస విత్తనాల పంపిణీ, దూడల ర్యాలీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆది రత్న సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా భైంసా ఏఎంసీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ విట్టల్ రైతులు, పశుపోషకులకు పశువుల ఆరోగ్య పరిరక్షణ, సంతానోత్పత్తి





మెరుగుదల, వ్యాధుల నివారణ, పోషకాహార నిర్వహణతో పాటు పశు గ్రాస సాగు ప్రాధాన్యతపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేసి, దూడల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గొర్రెల పెంపకదారులు, పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాడి వ్యయం తగ్గాలి.. శాస్త్రీయంగా ముందుకు వెళ్లాలి

### పశువులకు టీకాలు వేసిన ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:

సృష్టిలోని పశువుల్లో పరమాత్మ ఉంటాడని.. పశువులలో కోట్లాది దేవతలు కొలువై ఉన్నారని పాడి పంటలకు రైతు ప్రగతికి పశువులు ఎంతో ముఖ్యమని అలాంటి పాడి పరిశ్రమ నిర్వహణ వ్యయం తగ్గి, శాస్త్రీయంగా రైతాంగం ముందుకు వెళ్లిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం పీర్లగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ షమీమ్ బేగం ఆధ్వర్యంలో జరిగిన రైతు వారోత్సవ కార్యక్రమంలో పశువైద్య శిబిరాన్ని పెద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాస్ రావు, జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి డాక్టర్ ఎస్ అరుణశ్రీ తదితరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం దూడలకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే



శంకర్ మాట్లాడుతూ.. మేలు జాతి పశువుల కోసం ప్రభుత్వం ఎన్నో విధానాలను రూపొందించిందని ఇందులో భాగంగా సేమన్ ను కూడా సబ్సిడీపై అందజేస్తుందని అన్నారు. మీరు రకమైన ఆవులను కలిగి పశుసంపదను అభివృద్ధి చేసి తద్వారా రైతుకు ఎంతో మేలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాడి రైతు చల్లగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాడి పరిశ్రమకు పూర్తి ప్రాధాన్యత అందిస్తున్నారని అన్నారు. రైతుల గ్రామాల వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకువస్తామని తెలిపారు. రైతు వారోత్సవాల్లో అన్నదాతలతో ప్రత్యక్షంగా అధికారులు మమేకం అయ్యి వారికి పూర్తిస్థాయిలో సూచన సలహాలు అందిస్తూ ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలలో పాడి పరిశ్రమ పూర్తి విధ్వంసం అయిందని గత ప్రభుత్వాలు పాలకులు పట్టించుకోలేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గంలో డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం కూడా లేకుండా చేశారని ఇది గత పాలకుల ఘనత అని అన్నారు. తను పాడి పరిశ్రమ గురించి పలు సందర్భాల్లో అసెంబ్లీలో ప్రస్తావించినట్లు తెలిపారు. త్వరలోనే జాయింట్ డైరెక్టర్ తదితర జిల్లా అధికారుల సమక్షంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి పశుసంవర్ధక శాఖ మరియు పశు వైద్య వ్యవహారాల అభివృద్ధికి పూర్తి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో 50 ఎకరాల భూమిని పశు వీర్య గణభివృద్ధి సంస్థ కోసం కేటాయించారని అయితే గత ప్రభుత్వం చాలీచాలని నిధులు ఇచ్చారని ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత సంస్థను ప్రారంభిస్తామని అన్నారు. దీనివల్ల నెలకు లక్ష మేలు రకమైన పశు వులను పొందవచ్చని సూచించారు.

### జిల్లాలో 30 గ్రామాల్లో ముమ్మర సేవలు

రంగారెడ్డి జిల్లాలోని 30 గ్రామాల్లో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో అనేక ప్రయోజన కార్యక్రమాలను పాడి రైతులకు ఏర్పాటు చేస్తున్నామని



రంగారెడ్డి జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాసరావు, జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ ఎస్ అరుణశ్రీలు అన్నారు. ఉచిత పశువైద్య శిబిరం రైతు వారోత్సవాల సందర్భంగా వారు సభలో మాట్లాడారు. గర్భకోశ వ్యాధులు పశువుల రోగనిర్ధారణ లింగ నిర్ధారణ తదితరు అంశాలను రైతులకు కులంకుశంగా వారు వివరించారు. లింగ నిర్ధారణ సెవన్ తో ఆడదొడల అభివృద్ధి పెద్ద ఎత్తున చేసేందుకు 93 శాతం వీలుందని వివరించారు. ఆడ పశువులను అభివృద్ధి చేయడం ద్వారా పశు గణాభివృద్ధి విజయవంతం అవుతుందని అన్నారు తద్వారా పాడి రైతుకు ఎంతో లాభమని అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో లింగ నిర్ధారిత 2వేల సెమన్ లకు ఉచితంగా రైతులకు అందజేసేందుకు మూడు లక్షల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించారని కృతజ్ఞతలు తెలిపారు. రైతులను పాడి నిర్వాణలో లాభసాటిగా చూసేందుకు ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అదేవిధంగా సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ యువతను చేర్చుకొని గ్రామాల్లో ఎంతో ముఖ్యమైన సేవలు అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ముగ్గురు ఉత్తమ రైతులకు బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు షమీమ్ బేగం, చందు నాయక్, గోపాల్ రెడ్డి, తదితరులను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏడి కే విజయ్ కుమార్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల పశువైద్యాధికారి ముక్కంటి రాజు, కేశంపేట వైద్యాధికారి డాక్టర్ ఎన్ నివేదిత, డాక్టర్ బి జయసుధ, నందిగామ వైద్యులు ఎన్ వంశీకృష్ణారెడ్డి, వీఎల్ఓ శోభ ఎల్ఎస్ఏ లావణ్య, జేవివో రాజీవ్ పైలట్, జేవివో కృష్ణ, సిబ్బంది చంద్రశేఖర్, సలీం, నరసింహ, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు లక్ష్మణ్ మహేష్ రాజు కృష్ణయ్య మహేందర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సిద్దయ్య, స్థానిక నేతలు నవాజ్ గోరి, ఖాదర్ గోరి, హైదర్ గోరి, వార్డు సభ్యులు బుద్ధుల జంగయ్య, ఇమ్రాన్ గోరి, గ్రామస్తులు నరసింహులు గౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

# సెల్ తీసుకోండి... జనగణన చేసుకోండి..

### ఆన్లైన్ ద్వారా అవకాశం..

### 11వ తేదీ నుంచి ఇంటింటికి జనగణన సిబ్బంది..

### ఫరూక్ నగర్ తాహసీల్దార్ నాగయ్య

### లింగారెడ్డిగూడెం గ్రామంలో మార్ దాన్ వాక్

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: చేతిలో ఉన్న సెల్ ఫోన్ లేదా ఇంట్లో ఉన్న కంప్యూటర్ ద్వారా స్వీయ జనగణన చేసుకునేందుకు ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరికి కల్పించిందని షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ ఎమ్మార్వో నాగయ్య అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడెం గ్రామంలో స్వీయ జనగణనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మార్ దాన్ వాక్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ జన గణ ఆన్లైన్ పై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు చేసుకోవచ్చని వెల్లడించారు.

ఈనెల పదవ తేదీ లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వివరించారు. ఈనెల 13వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి జనగణన కోసం కేటాయించిన సిబ్బంది వస్తారని, ప్రజల స్వచ్ఛం దంగా తమ వివరాలను అందించి సహకరించాలని సూచించారు. ఈ




విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు, కొనెంటి సాయికుమార్, గ్రామస్తులు నరేందర్ రెడ్డి, జంగయ్య యాదవ్, ప్రతాపరెడ్డి, దాదేమియా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శనివారం 09, మే 2026




# జన గణనపై నగరంలో అవగాహన ర్యాలీ

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**
దేశ ప్రగతికి పునాది అయిన జన గణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పచ్చజెండాను ఊపీ మారథన్ 2 వాక్ ను ప్రారంభించారు.

నగరపాలక సంస్థ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, వాకర్లు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి నగరపాలక సంస్థ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభా లెక్కింపు దేశ భవిష్యత్తును, అభివృద్ధి ప్రణాళికలను నిర్ణయించే ఒక అత్యంత కీలకమైన ప్రక్రియ అన్నారు. గతంలో 2011లో జనాభా గణన జరిగిందని,ప్రజల ప్రస్తుత అవసరాలను గుర్తించి, దానికి అనుగుణంగా విద్యా, ఉపాధి మరియు మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ఎంతో అవసరమని పేర్కొన్నారు. తప్పుడు సమాచారం ఇవ్వకుండా, వాస్తవాలను తెలియజేయడం ద్వారా ప్రభుత్వం సరైన సంక్షేమ పథకాలను రూపొందించడానికి వీలవుతుందని తెలిపారు. స్వీయ గణన ప్రక్రియ చేసుకోవడంతో పాటు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు "ప్రతి ఇంటి సమాచారం – దేశ ప్రగతికి పునాది" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ 2011 తర్వత ప్రభుత్వం జన గణన ప్రక్రియను మల్లీ అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన స్వీయ గణన ద్వారా మీ యొక్క వివరాలను సొంతంగా నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మే 11 నుండి జనాభా లెక్కింపు ప్రారంభం అవుతుందని ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు ఇంటింటికి వచ్చి జనాభా లెక్కల వివరాలను నమోదు చేస్తారని తెలిపారు.భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలంటే జన గణన చాలా ప్రధానమైందని తెలిపారు.సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడానికి జనాభా లెక్కింపు చాలా ప్రధానమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్ రావు, పలువురు పాలకవర్గ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, క్రీడా కారులు, వాకర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం నిర్లక్షంతోనే

# ధాన్యం రైతులకు తిప్పలు

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
చొప్పదండి మండలం ఆర్నకొండలో తూకం వేసి తయారుగా ఉన్న వేల బస్తాల ధాన్యం తరలించడం లేదని మండలంలోని ఆర్నకొండ లో రైతులు రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

చొప్పదండి మండలంలో అనేక ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత వారం రోజులుగా తూకం వేసి బస్తాల్లో నింపిన ధాన్యం మిల్లర్లు దిగుమతి చేసుకోక రవాణా లారీలు లేక కొనుగోలు కేంద్రాలలోనే ఉండిపోయింది. గురువారం ఆకస్మాత్తుగా గాలి దుమారంతో పాటు వర్షం రావడంతో రైతులు పాలిథిన్ కవర్లు లేక నానా అగచాట్లు పడ్డారు. చొప్పదండి మండలం నుంచి సేకరించవలసిన దాన్యంలో ఇప్పటి వరకు కేవలం 10 శాతం మాత్రమే ప్రభుత్వం సేకరించ గలిగింది. మిగిలిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే బస్తాలలో నింపి గాని లేదా రైతు ధాన్యం రాశులుగా గాని అలాగే ఉంది. ఎండలు విపరీతంగా కాస్తుండడంతో ధాన్యం పూర్తిగా ఎండి

తేమ శాతం 11 - 12 కు పడిపోయింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో తీవ్ర ఆగ్రహం గా ఉన్న రైతులు నిన్నటి గాలి దుమారంతో మరింత ఆందోళన చెంది బి ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ మరియు బీజేపీ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మొగిలి మహేష్ ల తో కలసి శుక్రవారం కొనుగోలు సెంటర్ సమీపంలోనే ఉన్న ఆర్నకొండ డబల్ రోడ్డుపై బైఠాయించారు.

ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నిర్లక్ష్య వైఖరి వహిస్తూ ఉన్నారని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఎక్కడిధక్కడే ఉన్నా



యంత్రాంగం పట్టించుకోవడం లేదని

ఇప్పటికీ 90 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని తక్షణం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా ఖరీదు చేసి తరలించాలని చొప్పదండి మండలంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది బస్తాల ధాన్యం అలాగే ఉంటే మేడిపల్లి సత్యం ప్రతిపక్షాలను విమర్శించడం విడ్డూరం అన్నారు ఆర్నకొండ సింగిల్ విండోలో 14000 బస్తాలు రాగంపేటలో 6000 బస్తాలు దేశాయిపేట లో 800 బస్తాలు చొప్పదండి సింగిల్ విండో పరిధిలో 80,000 బస్తాల ధాన్యం కల్లాలలోనే ఉండిపోతే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాత్రం ప్రతిపక్షాలను విమర్శిస్తూ పొద్దుపుచ్చుతున్నారని

ఆరోపించారు. చొప్పదండి సి ఐ ప్రదీప్ కుమార్, రామడుగు ఏస్ ఐ ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తు నిర్వహించారు కార్యక్రమంలో చొప్పదండి బిజెపి రూరల్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్. దేశాయిపేట సర్పంచ్ గుంట రవి అర్నకొండ మాజీ ఎంపిటిసి గొల్ల సునంద -గట్టయ్య,బిజెపి ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపెల్లి శ్రీనివాస్,కాయిత సాయి, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములకు పొడి బిక్ష

**కాశీబుగ్గ, అక్షిత న్యూస్:**
వరంగల్ తూర్పు కాశీబుగ్గ ప్రాంతం లోని, 20 వ డివిజన్ ముదిరాజ్ వీధిలో, తెలంగాణ ఉద్యమ నాయకులు కొడారి రవి – రేణుక దంపతులు వారి స్వగృహం లో హనుమాన్ మాల ధారణ వేసుకున్న, హనుమాన్ స్వాములకు, పొడి బిక్ష ను పెట్టడం జరిగింది. హనుమాన్ స్వాములు వారిని, వారి కుటుంబాన్ని,ఆయురారోగ్యాలతో,ఉండాలని దీవించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు రాం పెల్లి శ్రీనివాసాచారి, శార్వాణి , సాయిరాం , హిమాన్స్, హనుమాన్



స్వాములు ఒడ్నాల రాజు, కేశ బోయిన దేవేందర్, శంకర్ , తెట్టే నాగరాజు , కళ్యాణ్ , రాహుల్ , మహి , లక్కీ సింధు, వరుణ్ , లక్కీ చిట్టెక్క, లావణ్య , ఓన్నాల బుచ్చమ్మ స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఆర్మీ హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
ఖమ్మం నగరం కొత్త బస్టాండ్ సమీపంలో గుడిబండ్ల పునీత్ రాజ్ నెంబర్ బోయిన మల్సూర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్మీ హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్





మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆర్మీ హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులను అభినందించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు కస్టమర్లకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్బిఐటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్జెసి కృష్ణ పాల్గొని నూతన హోటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే నేరం

### కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై గురువారం రోజు చార్జెషీట్స్ వేయగా పట్టుబడిన ఎనమది మంది మైనర్ బాలురను జువేనైల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా అట్టి మైనర్ బాలురను 1రోజు బాలల పరశీలన గృహానికి పంపడం జరిగిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు .ఇకపై లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపిన మైనర్లకు, మేజర్లకు ఇలాగే ఛార్జిషీట్ కేసులు పెట్టడం జరుగుతుందని కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పరిటాల కేఫ్‌ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

ఖమ్మం/అక్షిత బ్యూరో:
ఖమ్మం నగరం బైపాస్ రోడ్డు 50 డివిజన్‌లో పరిటాల రవీందర్ పరిటాల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పరిటాల కేఫ్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





యువత స్వయం ఉపాధి దిశగా ఆలోచించాలని కాఫీ టీ ప్రియులకు నాణ్యమైన సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభ కార్యక్రమలో డిసిసి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హాజరై కేఫ్ నిర్వాహకులకు అభినందించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు పరిటాల రవీందర్ సురేష్ అతిథులను శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ మెరిగల వెంకటేష్ కొంచెం ద్రౌపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ ప్రవీణ్ పొదిల కొండ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు నట్టల మందులు పంపిణి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం దూడల ప్రదర్శన కార్యక్రమం.. పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో శుక్రవారం గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 34 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి



సంబంధించిన వైద్యాన్ని అందించారు.

46 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు.

కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రపల్లి కుమారి, వార్డు మెంబర్లు నందిపాటి చైతన్య, బుడిగబోయిన సతీష్. చతుర్ల శ్రీనివాస్, మిర్యాల గూడ మండల పశు వైద్యాధికారి నాయిని దుర్గారమాదేవి, ఎల్ఎఎస్ నాగరాజు, విఎ సుభానా, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, ఓఎస్ కాంతమ్మ, వాలియా గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి ప్రభాకర్, సందీప్, హరి, విజయేందర్, శ్రీను, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నిత్యం డివిజన్ ప్రజల కోసం పనిచేసిన ఏకైక కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ

**-19 డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశా**

**-సహకరించిన అధికారులకు డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు**

**-ఖమ్మం 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ**



ఖమ్మం/అక్షిత బ్యూరో:
ప్రజా ప్రతినిధి అంటే కేవలం ఓట్ల సమయంలో హడావుడి చేసి గెలిచిన తర్వాత ప్రజలకు కనిపించని అందుబాటులో ఉండని ప్రజా ప్రతినిధులను మనం ఎంతమందిని చూసి ఉంటాం కానీ ఖమ్మం నగరం 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూర వెంకటనారాయణ ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు డివిజన్ లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కరిస్తూ నిత్యం ప్రజలతో మమేకమైన ఏకైక కార్పొరేటర్ గా ఖమ్మంలో ప్రసిద్ధి చెందారు. ఐదేళ్ల పరిపాలన పూర్తయిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ

ఖమ్మం నగరం 19వ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశానని ఈ ఐదేళ్ల కాలంలో తనకు సహకరించిన అధికారులకు అనధికారులకు డివిజన్ ప్రజలకు 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. 19వ డివిజన్ అభివృద్ధి కోసం సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఎనిమిదిన్నర కోట్లు నిధులు తో అభివృద్ధి పనులు విద్యుత్ సమస్యలు డివిజన్లో లేకుండా చేశానని నిత్యం ప్రజల మధ్యనే ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటూ పనిచేశానని తెలిపారు. డివిజన్ అభివృద్ధిలో తనకు అన్ని విధాలుగా సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మేయర్ పునుకొల్లు నీరజకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నన్ను నమ్మి గెలిపించిన డివిజన్ ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై స్పందిస్తానని నిత్యం డివిజన్ ప్రజల కోసం అండగా ఉంటానని తెలిపారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్, అక్షిత బ్యూరో: ఉద్యోగంలో స్థాయి పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి పొందిన 25 మంది అధికారులు





శుక్రవారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఎస్.ఐ భుజాలపై నక్షత్ర చిన్నహాలను అలంకరించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో వినడం, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవడం, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాలన్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.

నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీపీ తెలిపారు.

# శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:
పేదల తిరుపతిగా ఖ్యాతి పొందిన కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా వేదపండితుల సమక్షంలో నిర్వహించిన భూమి పూజ, యాగంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు.కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్ లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌల్తాబాద్



వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి , పలువురు ప్రజా ప్రతినిధులు, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు , దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.8 వేల కోట్ల ప్రగతి పనులు

## మోడీ సభను విజయవంతం చేయాలి

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**
ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బీజేపీ బహిరంగసభను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజక వర్గ సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజక వర్గం గోపన్ పల్లి లో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో 8 వేల కోట్లు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. పెట్రోలియం ఉత్పత్తుల టెర్మినల్ ప్రారంభోత్సవం, బి బి నగర్ లో ఎయిమ్స్, కాజీపేట - విజయవాడ 3 వ రైల్వే లైన్, కాజీపేట - పెద్దపల్లి బైపాస్ లైన్ , రాష్ట్రానికి 5 వందే భారత్ ట్రైన్స్ కేటాయింపు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్రానికి భరోసా బీజేపీ పార్టీ అని వారు అన్నారు. పరేడ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో మోడీ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు కావున నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని మోడీ సభను జయప్రదం చేయాలని కొరారు.

జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ అలె ప్రభాకర్ రాజ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మోడీ మూడవ సారి ప్రధాని గా గెలిచి తెలంగాణకు వస్తున్న సందర్బంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గ నుండి వేల సంఖ్యలో ప్రజలు పాల్గొనేటట్లు డివిజన్, బూత్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు , మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, వివిధ డివిజన్ లకి చెందిన కార్యకర్తలు, డివిజన్ బీజేపీ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మేయర్

### - మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
నగర అభివృద్ధి కోసం తమ పాలకవర్గం నిరంతరంగా కృషి చేస్తుందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 44 వ డివిజన్ లో పర్యటించారు. సప్తగిరి కాలనీలో స్థానిక కార్పోరేటర్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డితో కలిసి 45 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థకు చెందిన 35 లక్షల రూపాయల సాధారణ నిధులతో ఎస్.డబ్ల్యూ.జి డ్రైనేజీ పైపులైన్ పనులకు మేయర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సంతోషి మాత ఆలయ ఆవరణలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న బోర్ వెల్, కాంపౌండ్ వాల్, టైల్స్ ఫిక్సింగ్ పనులకు కూడా భూమీ పూజ చేశారు. మేయర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్థానిక కోదండరామాలయంలో వికాసతరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగవద్గీత శ్లోకాల శిక్షణ తరగతులను మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సంధర్బంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే పాలకవర్గ లక్ష్యమన్నారు. విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధుల వినియోగంను బట్టి దశల వారిగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే నగర వ్యాప్తంగా 66 డివిజన్ల అభివృద్ధి పనులకు 10 చొప్పున నిధులు కేటాయించి టెండర్లు పూర్తి చేశామని తెలిపారు. మరో వైపు యూఐడిఎఫ్ కు 50 కోట్ల నిధుల అభివృద్ధి పనులను కూడ త్వరలోనే చేపట్టి నగరంలో అభివృద్ధి పనుల జాతర కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాకారంతో పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్లను అభివృద్ధి చేయడమే మా పాలకవర్గం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తేల్ల లక్ష్మీ రమేష్, డీఈ ఓం ప్రకాష్, ఏఈ గట్టు స్వామీ, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# నాలుగు నెలల వేతనాలు విడుదల చేయాలి

## సిఐటియు మండల నాయకులు చింతల నాగరాజు

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి**
ఉప్పునుంతల మండలంలో పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు విడుదల చేయాలి

ఉప్పునుంతల,: మండలంలో గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు మండల నాయకులు చింతల నాగరాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నాయకులు రామచంద్రయ్య, వెంకటయ్య లు డిమాండ్ చేశారు . వేతనాలు లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను విడుదల చేయాలి అన్నారు. యూనిఫామ్స్ అందజేయాలి. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలయ్య పాల్గొన్నారు.





# నీటి వృధాను అరికట్టాలి

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.గోపినాథ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
రైతులు నీటి వృధాను నివారించి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎన్ఎస్పి డివిజన్ నెంబర్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. గోపినాథ్ కోరారు. శుక్రవారం ప్రజాపాలన పల్లె ప్రగతి 99రోజుల కార్యక్రమం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతులను చైతన్య పర్చే కార్యక్రమంలో సాగర్ ఎడమ కాల్వ, మూసి నది వృధా నీటిని మళ్లించే కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు ఎంపి, ఎమ్మెల్యే,



ఎమ్మెల్సీల సహకారంతో ప్రభుత్వ ఆమోదం పొందాలని కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్లో నాగార్జునసాగర్ జాలాశయం సంతృప్తికర నీటిమట్టం రాగానే ఎడమ కాల్వకు నీటివిడుదల సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, తక్కెళ్ళపాడు మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్ సూచించిన మూసి కాల్వ మరమ్మతులు, పూడిక తొలగించే పనులకు అంచనాలు సిద్ధం చేస్తామని 70 లక్షలు వరకు ఖర్చు అయ్యే అవకాశాలుంటాయని అంచనాలు సిద్ధం చేస్తామని ప్రభుత్వ ఆమోదం తీసుకు వస్తే పనులు పూర్తి చేస్తామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్ అన్నారు. అదేవిధంగా కాల్వపల్లి చెరువు జాలు కాలువ పనులు కూడ ప్రభుత్వ ఆమోదం తీసుకోవచ్చి పనులు చేయించుకోవాలని ఆయన కోరారు. ప్రతి రైతు ప్రతి సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ వ్యవ సాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఓ మేకల ఋష్యేంద్రమణి అన్నారు. ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులను కోరారు. సమావేశంలో డిఇఇ శివ, ఎఇ బిక్షం

# రెడ్‌క్రాస్ అవిశ్రాంత కృషి అనిర్వచనీయం

### - రెడ్ క్రాస్ చైర్మన్, డాక్టర్ అంబటి

మహబూబ్ నగర్, అక్షిత న్యూస్: ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, మానవత్వమే మహోన్నత సేవ అనే భావనతో నిరంతరం సేవలందిస్తున్న రెడ్ క్రాస్ చైర్మన్, డాక్టర్ అంబటి నటరాజ్, అభినంద నీయులు.. నేడు "ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం" సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లయన్ అంబటి నటరాజ్ మరియు కమిటీ సభ్యులు వాలంటీర్లకు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. బాధలో ఉన్న ప్రతి మనిషికి ఆశాకిరణంగా నిలుస్తూ, మానవత్వపు విలువలను సజీవంగా కాపాడుతున్న రెడ్ క్రాస్ సేవకులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ అంబటి నటరాజ్ అవిశ్రాంత కృషి అనిర్వచనీయమం. మానవ సేవనే పరమ ధర్మంగా భావించి ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న స్వచ్ఛంద సేవకుల త్యాగం, నిబద్ధత సమాజానికి స్ఫూర్తిదాయకమం.. సంక్షోభ సమయాల్లో కరుణ, సంఘీభావం, సేవాభావం ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటిచెబుతున్న రెడ్ క్రాస్ సంస్థ సేవలు అభినందనీయమం. మానవతా విలువలను మరింత బలోపేతం చేసే ఈ సేవా స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాము.







# చలివేంద్రం ఏర్పాటుతో చెత్తకి చెక్ పెట్టిన బలరాం యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :** కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ హనుమాన్ గుడి దగ్గర రోడ్డుపై విపరీతంగా చెత్త వేస్తున్నారు. దాని ద్వారా దుర్వాసనతో దోమలు వ్యాపించి విషజ్వరాల పాలై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిహెచ్ఎంసి సిబ్బంది పలు మార్లు చెప్పిన చెత్త అదే ప్రదేశంలో వేస్తున్నారు. అందుకు పరిష్కారంగా శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం యాదవ్ ఆలోచించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి చెత్తకి చెక్ పెట్టారు. వేసవి కాలం సమయంలో ప్రజల దాహాన్ని తీరుస్తూ మరియు చెత్త వేయకుండా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేసినందుకు స్థానిక ప్రజలు బలరాం యాదవ్ ఆలోచన పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన గుండె భాస్కర్ గౌడ్ మంగళవారం రాత్రి దేవరకద్ర దగ్గర లారీ యాక్సిడెంట్ అయి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000/-వేల రూపాయలు



ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూళ్ళ సుధాకర్, లక్ష్మీనారాయణ, మాధవులు, భగవాన్, శ్రీను, లక్ష్మయ్య,శేఖర్, ఆంజనేయులు,రవి, రవితేజ, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాడాపూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం

**- మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల బండల పరిధిలోని సూరాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మాడాపూర్ గ్రామంలో 99 రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మెగా పశు వైద్య శిబిరం నిర్వహించబడును. ప్రాథమిక పశు వైద్యశాల, లింగాల. నందు ఏర్పాటు చేయడం జరిగింది. మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, మండల వ్యవసాయ



అధికారి అనిల్,డిప్యూటీ సర్పంచి ,గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..రైతులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స మరియు మందులు అందించారు..వేసవిలో పశువులకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.

# అమెరికాలో పాలమూరు యువకుడికి రూ.2 కోట్ల వేతనం

## పాలమూరు గడ్డపై పుట్టిన బిడ్డ,ఆకాశమే హద్దుగా ఎదిగిన వేళ భారతవని గర్విస్తున్నది..

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**
పాలమూరు గడ్డపై పుట్టిన బిడ్డ,ఆకాశమే హద్దుగా ఎదిగిన వేళ దేశం.. రాష్ట్రము గర్విస్తున్నది. తన తెలివితేటలతో రూ. 2 కోట్ల వార్షిక వేతనంతో ప్రతిఫలం దక్కింది! కళ్ళు చెదిరే ప్యాకేజీ తో అమెరికా దేశంలో భారత గౌరవాన్ని నింపాడు.అంతే కాదు

అభిలాష్ రెడ్డి యువతకు ఆదర్శం,...నీ విజయం తెలంగాణకు గర్వకారణం అని ప్రజల మన్ననలను అందుకున్నాడు.



తెలంగాణలోని పాలమూరు యువకుడు అమెరికాలో సత్తా చాటి కళ్ళు చెదిరే ప్యాకేజీతో ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నాడు. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాలకు చెందిన అభిలాష్‌రెడ్డి కాలిఫోర్నియాలోని ప్రముఖ టెక్నాలజీ సంస్థ 'సిస్కో' నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో తన ప్రతిభను చాటి ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. అభిలాష్ తండ్రి యుగేందర్‌రెడ్డి ప్రభుత్వ టీచర్ కాగా, తల్లి శోభారాణి డీఆర్‌డీవో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ.. తమ కుమారుడి ఉన్నత చదువుల కోసం మహబూబ్‌నగర్‌లో స్థిరపడ్డారు. అభిలాష్‌రెడ్డి చదువులో మొదటి నుంచి చురుకుగా ఉండేవాడు. అతడి తెలివితేటలను గుర్తించిన హైదరాబాద్‌లోని నారాయణ విద్యాసంస్థలు స్కూల్, ఇంటర్ విద్యను ఉచితంగా అందించాయి. 2016లో పదో తరగతిలో 600 మార్కులకు 595 మార్కులు, 2018లో ఇంటర్‌లో 1000కి 963 మార్కులు సాధించి తన సత్తా చాటారు.

## ఐఐటీ గౌహతిలో డేటాసైన్స్

అదే ఏడాది జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఐఐటీ గౌహతిలో డేటాసైన్స్ విభాగంలో సీటు సంపాదించారు. 2022లో బీటెక్ పూర్తి చేసిన అనంతరం, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ఎంఎస్ (మీా) పూర్తి చేశారు. 2026 మార్చిలో తన చదువు ముగిసిన వెంటనే ఈ మెగా ఆఫర్‌ను దక్కించుకున్నారు. పాలమూరు వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన ఒక యువకుడు ఐఐటీలో ఉన్నత చదువులు చదవడమే కాకుండా, అమెరికాలోని టాప్ యూనివర్సిటీలో రాణించి ఇంతటి భారీ ప్యాకేజీ సాధించడం స్థానిక విద్యార్థులకు గొప్ప స్ఫూర్తినిస్తోంది.ఖఇ

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**- తహసీల్దార్ ఎదుట బైండ్ ఓవర్**

**- అక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని ఎస్సై శేఖర్ హెచ్చరిక**

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**
అడవిదేవులపల్లి మండలంలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త నందికొండ గ్రామానికి చెందిన రమావత్ అమర్ సింగ్ అనే వ్యక్తి ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు గుర్తించిన అధికారులు,అతడిని



తహసీల్దార్ ఎదుట బైండ్ ఓవర్ చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.ప్రభుత్వం పేద ప్రజల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద నుంచి కొనుగోలు చేయడం,అక్రమంగా నిల్వ ఉంచడం లేదా రవాణా చేయడం చట్ట విరుద్ధమని ఎస్సై శేఖర్ స్పష్టం చేశారు.ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే అధికారులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**
శుక్రవారం'99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' సందర్భంగా రైతు వారంలో భాగంగా ఫోర్ట్ వరంగల్‌లో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, లేగ దూడలకు ఏలిక పాముల మందులు అందించడంతో పాటు రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.

అదేవిధంగా పశు వ్యాధులు, లేగ దూడల పోషణ, పశుగ్రాసాల పెంపకం మరియు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.

జిల్లాలోని 13 మండలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, మొత్తం 685 పశువులకు గర్భకోశ చికిత్సలు, 222 లేగ దూడలకు ఏలిక పాముల మందులు, మినరల్ మిక్సర్ పంపిణీ చేయడంతో పాటు 490 కేజీల పశుగ్రాస విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా 407 మంది రైతులు లబ్ధి పొందారు.



ఈ కార్యక్రమంలో ఫోర్ట్ వరంగల్ రెండు డివిజన్ల మాజీ కౌన్సిలర్లు, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖాధికారి డా. బాలకృష్ణ, డా. రవీంద్ర, డా. కిరణ్ కుమార్, డా. ఝాన్సీ, డా. రాధిక, వ్యవసాయ శాఖ అధికారులు, డిపార్ట్మెంట్ సిబ్బంది గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల హక్కుల రక్షణకు సంపూర్ణ మద్దతు

## ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం

**వరంగల్, అక్షిత బ్యూరో:**
తెలంగాణ వరంగల్ దళిత క్రిస్టియన్ సొసైటీ ప్రెసిడెంట్ గంధం అరుణ్ జేమ్స్ సెక్రెటరీ ఎమ్మెస్ రాజు ల ఆధ్వర్యంలో వరంగల్లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్లో జరిగిన దళిత క్రైస్తవుల అవగాహన సదస్సు నిర్వహించి దళిత క్రిస్టియన్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్ ఈ మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ పోరాటంలో తన పూర్తి మద్దతు ప్రకటించారు. దళిత క్రైస్తవులకు మద్దతు ప్రకటించిన కోదండరాం ని కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్



నాయకులు జన్ను శ్యామ్, కరుణాకర్, సుమియోన్ పాల్,పోలపాక అనిల్, రాజా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంశపారంపర్య క్యాన్సర్‌కి సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్‌లో టార్గెటెడ్ థెరపీ ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు

## -ఆంకాలజిస్ట్ మరియు హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్లో కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ మరియు హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల తీరులో మనం ఒక గణనీయమైన మార్పును చూస్తున్నాము. పొగత్రాగని వారు యువకులు అధిక సంఖ్యలో ఈ వ్యాధి బారిన పడుతున్నారు. జన్యుపరమైన కారకాలు ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలో కీలక పాత్ర పోషిస్తాయి.ఎన్జిఎస్ పీసీర్ వంటి అధునాతన రోగ నిర్ధారణ పద్ధతులు అలాగే టార్గెటెడ్ థెరపీ ఇమ్యునోథెరపీ వంటి చికిత్సల రాకతో మనం ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన ప్రభావవంతమైన చికిత్సా విధానాలను అందిస్తున్నాము.

ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేయడం వల్ల లక్షణాలు కనిపించక ముందే ప్రమాదంలో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు. తద్వారా చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయని అన్నారు.అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్ కి చికిత్సా విధానాలు సాంప్రదాయ కీమోథెరపీని దాటి అభివృద్ధి



చెందాయి.నేడు టార్గెటెడ్ థెరపీ ఇమ్యునోథెరపీ అనేవి మనుగడ రేట్లను జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా రోగులకు కొత్త ఆశను అందిస్తున్నాయి.టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపై దృష్టి సారిస్తుంది.అయితే ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఒకప్పుడు సాంప్రదాయ చికిత్సా పద్ధతులు పరిమితంగా ఉన్న అధునాతన దశలలో ఈ చికిత్సలు ప్రత్యేకంగా మన సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు నాగార్జున బాల కృష్ణ పాల్గొన్నారు.





# కాగజ్‌నగర్ పేపర్ మిల్లును సందర్శించిన మంత్రి జూపల్లి

**కాగజ్ నగర్, అక్షిత ప్రతినిధి:**
రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శు క్రవారం కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్లును సందర్శించారు. ఈ సంద ర్భంగా మిల్లు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనం తరం మిల్లులోని వివిధ విభాగాలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు.

కలప నుంచి కాగితం తయారయ్యే వివిధ దశలను మంత్రి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కలపను ముక్కలుగా చేయడం, ఆపై గుజ్జుగా మార్చడం, రసాయనాల వినియోగం నుంచి తుది దశలో పేపర్ రోల్స్ సిద్ధమయ్యే వరకు సాగే సంక్లిష్ట ప్రక్రియను, యంత్రాల పనితీరును మిల్లు సాంకేతిక నిపుణులు ఆయనకు వివరించారు.

ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై ఆయన మిల్లు యాజమాన్యం, కార్మికులతో చర్చించారు.

ఆయన వెంట ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె హరిత ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత పశు వైద్య శిబిరం

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మన బల్మూరు మండలం,తుమ్మనపేట గ్రామంలో ఆవులు, గేదెల్లో సంతానోత్పత్తి శిబిరం, మేలు జాతి దూడల ప్రదర్శన, పశుగ్రాస విత్తనాల పంపిణీ మరియు వివిధ రకాల గడ్డి జాతుల ,వేసవికాలంలో పశువుల రక్షణపై ప్రత్యేక దృష్టి గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుమ్మనిపేట గ్రామ సర్పంచ్ పుట్ట సురేష్ చేతుల మీద ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 17 గేదెలలో, 10 ఆవులలో వివిధ రకాల గర్భకోశ వ్యాధి చికిత్స చేయడం జరిగింది, 82 పశువులకు సాధారణ చికిత్స చేయడం జరిగింది.



21 మేలు జాతి దూడల ప్రదర్శన మరియు వాటికి నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది, 8 మంది రైతులకు 75 శాతం సబ్సిడీపై పి ఎస్ హెచ్ - 24 రకం గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బల్మూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ అనిల్, తుమ్మనపేట పశువైద్యాధికారి డాక్టర్ మహేశ్వరి, తుమ్మనపేట ఉపసర్పంచ్ రాజు,మాజీ సర్పంచ్ తిరుపతిరావు, మాజీ ఎంపిటిసి సుధాకర్ గౌడ్, వార్డు మెంబర్లు, పారా వెటర్నరీ సిబ్బంది కిషోర్, మంజు, వెంకటయ్య, కరీం ,ఎల్ల గౌడ్ ,గోపాలమిత్రులు తిరుపతయ్య ,పర్వతాలు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రాంపురం గ్రామంలో ఉదయం 8గంటలకు స్నేహ సమ్మర్ క్యాలెండర్

## వివోఏ వెంకటయ్య స్నేహ కోఆర్డినేటర్ మల్లమ్మ

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**
రాంపురం గ్రామంలో ఉదయం 8గంటలకు స్నేహ సమ్మర్ క్యాలెండర్ లోభాగంగా వివోఏ వెంకటయ్య స్నేహ కోఆర్డినేటర్ మల్లమ్మ గ్రామ సర్పంచ్ ఏ శివకుమార్ అంగన్వాడీ టీచర్ ఎం పుష్పలత. ఆశ



వర్కర్ మంజుల. కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం పౌష్టిక ఆహారం గురించి కిశోర బాలికలకు అంగన్వాడి టీచర్ ఏ ఆహారం తీసుకోవాలి ఆకుకూరలుపండ్లు పిండి వంటలు గురించి శక్తివంతంగా బలహీనత రక్తహీనత గురించి వివరంగా తెలియజేశారు. గ్రామ సర్పంచ్ శివకుమార్ కూడా ఆరో గ్యంగా ఉండాలంటే మంచి ఆహారం అవసరమని తెలియజేశారు.